18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 19 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

# ధ్వజారోహణంతో కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : జేఈఓ వి.వీరబ్రహ్మం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీనివాస మంగా పురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభ మయ్యాయి. ఫిబ్రవరి 18 నుండి 26వ తేదీ వరకు ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం తెలిసిందే.





# పూర్వవైభవం కోల్పోయిన కొత్తపట్నం



# పురాతన ఓడరేవు

### కాలగర్భంలో అంతరించి పోయిన సహజ సిద్ధమైన కొత్తపట్నం ఓడరేవు

### అలనాటి జాడల కోసం బృహత్తర పరిశోధన

**కోట, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా కోట మండలం కొత్తపట్నం గ్రామం పూర్వం వర్తక వాణిజ్య కేంద్రంగా వెలుగొందింది. ఆరవ శతాబ్దం నాటి శాలి వాహన కాలంలో ప్రపంచ దేశాలతో కొత్తపట్నం లోని ఓడరేవు ద్వారా వ్యాపార లావాదేవీలు భారీ స్థాయిలో జరిగినట్లు పూర్వీకులు చెబుతున్నారు. ముఖ్యంగా 3వ శతాబ్ది నుంచి 16వ శతాబ్దం వరకు విదేశీ భారీ నౌకలతో బిజీగా వుండేదని తెలిసింది. ప్రస్తుతం గత వైభవాన్ని కోల్పోయి ఉనికిని కోల్పోయింది. గత వైభవా నికి గుర్తుగా కొత్తపట్నం గ్రామంలో అతి ప్రాచీనమైన




విష్ణు ఆలయం మనకు కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ విష్ణాలయం శిధిలావస్థితిలో కూలిపోయేందుకు సిద్ధం గా ఉంది. అదేవిధంగా మరొక ఆలయం. శివాలయం కూడా మనకు దర్శనమిస్తుంది. ఈ ఆలయాలు కూడా ఈగ్రామానికి సంబంధించి గుర్తు చేస్తాయి. కొత్తపట్నం గ్రామానికి ఆనుకునిఉన్న బంగాళాఖాతంలో సముద్రం వద్ద సహజసిద్ధమైన ఓడరేవు

మిగతా 2లో

### అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం కోసం

# ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్‌గిన్నిస్ వరల్డ్ రికార్డ్

**తిరుపతి, మేజర్‌న్యూస్:**

భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొన గా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశువికాస్‌డేలో భాగం గా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతి పెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశా లలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు, 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందా రు. భారత దేశంలో, గ్రామీణ ప్రాంత జనాభాలో దాదాపు 65-70% మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయం లేదా వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడు తున్నారు. అందువల్ల, వారి జీవనోపాధి ఉత్పత్తి కార్యకలా పాలు, ఆర్థిక శ్రేయస్సులో పశువులు కీలక పాత్ర పోషిస్తా యి. ఈ విడదీయరాని బంధాన్ని గుర్తించి, ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని "మేరా పశు మేరా పరివార్" అనే నేపథ్యంతో జరుపుకుంది, ఇది ఈ గ్రామీణ కుటుంబాల జీవితాల్లో పశువుల ప్రాముఖ్యతను



పునరు ద్ఘాటించింది. వార్షిక కార్యక్రమంలో 6,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు చురుకుగా పాల్గొన్నారు, ఇది గ్రామీణ సంక్షేమం పట్ల కంపెనీ నిబద్ధతను వెల్లడించింది. ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీశంతను మిత్రా మాట్లాడుతూ, ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ వద్ద, అర్థవంతమైన ప్రభా వాన్ని సృష్టించే సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించ డం పట్ల మేము స్థిరంగా మా నిబద్ధత వెల్లడిస్తున్నాము. భారతదేశ వ్యాప్తంగా 1000o శాఖల నిర్వహణతో, మా ప్రాథమిక దృష్టి టైర్-2o ప్రాంతాలపై నిలిచింది, మా శాఖలలో దాదాపు 90% ఈ ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడ్డాయి. వాస్తవానికి, గత రెండు సంవత్స రాలలో, మేము దాదాపు 300 శాఖలను

మిగతా 2లో

## ఆధార్ నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలి : కలెక్టర్ 5 లో

## 27 ఎర్రచందనం దుంగలు స్వాధీనం... ఒకరి మృతి 4 లో

# నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం వస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి బందోబస్తు ఏర్పాట్లుపై అధికారులతో చర్చించారు. బందోబస్తు సంబంధించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వచ్చే ప్రదేశం, వెళ్ళే ప్రదేశంలో ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మహిళా విశ్వ విద్యాలయంలో నారాలోకేష్ శ్రీపద్మావతి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభిస్తారు. అనంతరం మహిళా విశ్వవిద్యాలంలో ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్య క్రమంలో కె.రవిమనోహరాచారి అదనపు ఎస్పి పరిపా లన, లత డీఎస్పీ మహిళ, రామయ్య సిఐ, మహిళా విశ్వ విద్యాలయం వీసీ ఉమా, రిజిస్టర్ రజినీ పాల్గొన్నారు.



# నక్ష పోగ్రాం కింద తిరుపతి పట్టణం ఎంపిక

### పారదర్శకంగా లోపాలు లేని భూ రికార్డులు తయారయ్యే విధంగా అధికారులు సర్వే ప్రక్రియచేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

### నక్ష ప్రోగ్రాం మన భారత ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది

### ఎంపీ గురుమూర్తి

### సర్వే ప్రక్రియను భారత ప్రభుత్వ నిర్దేశాల మేరకు నిర్వహిస్తున్నాం- కమిషనర్ మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ద్వారా నక్ష కార్యక్రమం కింద తిరుపతి పట్టణం ఎంపిక కాబ డిన నేపథ్యంలో పట్టణంలో సర్వే ప్రక్రియ ద్వారా పార దర్శకంగా లోపాలు లేని భూ రికార్డులు తయారయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారంఉదయం స్థానిక




కచ్చపి ఆడిటోరియం నందు కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం నక్ష సర్వేపై వర్క్‌షాప్‌ను కలెక్టర్ ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్‌సి మునికృష్ణ, కార్పొరేటర్ అనితలతో కలిసి పాల్గొ న్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నక్షా భారత ప్రభుత్వ మార్గ నిర్దేశాల మేరకు చేపట్టడం జరుగుతుందని ఈ సర్వే ద్వారా తిరుపతి పట్టణంలోని పలు

మిగతా 8లో



## రోడ్డు నిర్మాణం కోసం ఆర్టీసీ బస్సును 20 రోజులు నెత్తకుప్పం వరకు తిప్పేందుకు అనుమతి ఇవ్వండి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని నెత్తకుప్పం ప్రధాన రహదారి ఆర్ అండ్ బి రోడ్ గుంతలమయమై ప్రజలు ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నారు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కల్వర్టు వరకు రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు విడుదలైందని ప్రజలు ప్రయాణం సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం పనుల కోసం 20 రోజులు పాటు తిరుపతి నుంచి నెత్తకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు తిప్పేందుకు అనుమతి ఇవ్వాలని నెత్తకుప్పం చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు ఆర్ టి సి అధికారులకు వినతి పత్రం సమర్పించారు ప్రత్యామ్నాయ రోడ్ ఏర్పాటు చేసుకోవాలన్నా రోడ్ ప్రక్కన ఉన్న రైతులు ప్రత్యామ్నాయ రోడ్ ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారని వినతి పత్రం లో విన్నవించారు చిత్తూరు-పెనుమూరు బస్సు వయా అనుప్పల్లి చంద్రగిరి మీదుగా తిరుపతి కి చేరుకునేందుకు విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు.

## తొలిరోజు గ్రామదేవత పొన్నెమ్మ గ్రామోత్సవం

**సత్యవేడు మేజర్న్యూస్:** సత్యవేడు నియోజక వర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణ అధికారి లత ఆధ్వర్యంలో తొలిరోజు గ్రామ దేవత పొన్నెమ్మకు పూజలు జరిపారు.ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ ఆధ్వర్యంలోనే అర్చక బృందం ఉదయం 7:30 కు గ్రామదేవత పొన్నెమ్మకు శాస్త్రక్తంగా అభిషేకం నిర్వహించి వివిధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం మహాదీపారాధన చేశారు. అనంతరం 9 గంటలకు విఘ్నేశ్వర స్వామికి పూజలు చేసిన తర్వాత సాయంత్రం నాలుగు గంటలకు వాస్తు శాంతి జరిపారు. రాత్రి 7 గంటలకు గ్రామదేవత ఉత్సవమూర్తిని మంగళ వాయిద్యాలు,భక్తుల సందడి మధ్య మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.గ్రామోత్సవ వేడుకలలో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారుకాగా ఆలయంలో ఫిబ్రవరి 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 19వ తేదీ ధ్వజారోహణం, పల్లకి వాహనంపై స్వామి వారి ఊరేగింపు, 20 తేదీన చంద్రప్రభవాహనం 21న కామదేను వాహనం,22వ తేదీన భూత వాహనం 23న అధికారనంది వాహనం, 24న గజవాహనం,25న అశ్వవాహనం,26న వృషభ వాహనం, 27న కల్పవృక్ష వాహనం, 28న త్రిశూల స్థానం,రావణబ్రహ్మ వాహనంపై శ్రీమరగదాంబిక వాల్మీకేశ్వరస్వామి ఉత్సవమూర్తులు మాడవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తూ కనువిందు చేయనున్నాయి

## బొజ్జల అనిక రెడ్డి జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యుల బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతుల ప్రథమ పుత్రిక బొజ్జల అనికా రెడ్డి జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తీశ్వర స్వామి పాలక మండలి మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ అధ్యర్యంలో శ్రీకాళహస్తి పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థిని, విద్యార్థులచే అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి, చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు వాకచర్ల గురప్ప శెట్టి, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ డీవీ నారాయణ, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఢిల్లీ బాబు, శ్రీకాళహస్తి పట్టణ కార నిర్వాహ కార్యదర్శి వజ్రం కిషోర్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని బాష,కోరా రాకేష్, వివేక్, మహేష్, నవీన్, తుమ్మబాల, కొండా సతీష్, మందల యాదగిరి, కుమార్, ధన తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ వైభవం కోల్పోయిన కొత్త పట్నం పురాతన ఓడరేవు

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన లంగరు రాయి కూడా మనకు దర్శనమిస్తుంది. సముద్ర తీరం నుంచి గ్రామంలోని శివాలయం వరకు ఒక దురు మనకు దర్శనమిస్తుంది. ఈ దరువు ద్వారానే పడవలు గ్రామాల్లోకి వచ్చేవని తెలుస్తుంది. కొత్తపట్నం గ్రామానికి రహదారులు లేని రోజుల్లో ఓడరేవు ద్వారానే ఆలయ పెద్దపెద్ద బండలు ఇక్కడికి తీసుకొచ్చారని తెలుస్తుంది. గతంలో కొత్తపట్నం గ్రామంలో పురావస్తు శాఖ అధికారులు సైతం తవ్వకాలు జరిపి అతిపెద్ద ఓడరే ఉండేదని పురావస్తు శాఖ అధికారులు గుర్తించడం జరిగింది. ఏ విధంగా స్వర్ణముఖి నది పరివారక ప్రాంతాల గురించి ఓ ప్రొఫెసర్ జరిపిన సర్వేలోనూ ఇక్కడ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఓడరేవు ఉండేదని గుర్తించారు. సముద్రం నుంచి శివాలయం వెనకవైపు వరకు వచ్చే కాలువ లో 25 అడుగుల లోతులో ఒక స్టీమర్ కూడా మునిగిపోయి ఉన్నట్లు గతంలో అధికారులు ఓ పరికరం ద్వారా గుర్తించడం జరిగింది. కొత్తపట్నంలో తవ్వకాలు జరిగితే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.









ఇది కొత్తపట్నంలో అంతరించిన పోర్టు వద్ద లభించిన 14వ శతాబ్దం నాటి చైనా మింగ్ వంశం చక్రవర్తి యైజాంగ్ జారీ చేసిన నాణెం

## అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం కోసం ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్

(మొదటిపేజీ తరువాయి)

జోడించాము, అన్నీ టైర్-2ం భౌగోళిక ప్రాంతాలలో ఉన్నాయి. సరైన ఉత్పత్తులు, ఆర్థికపరిష్కారాలను అందించడం ద్వారా ఆర్థిక చేరికను ప్రోత్సహించడం మా లక్ష్యం, అది కమ్యూనిటీలకు వారి జీవిత చక్రంలోని ప్రతి దశలో వారికి సేవ చేయ దానికి మాకు వీలు కల్పిస్తుంది. అంకితభావంతో బహుళ వేదికలలో అతిపెద్ద పశు



వుల సంక్షేమ పాఠం కోసం గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించడంలో తమ అత్యుత్తమ నిబద్ధత మరియు కృషిని ప్రదర్శించిన మా ప్రతి ఉద్యోగికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం పశు వికాస్ దినోత్సవం పశువుల సంరక్షణలో అంచనాలను అధిగమించడమే కాకుండా, భారతదేశం లోని బహుళ వేదికలలో ప్రత్యేక విజ్ఞాన సెషన్‌లను పరిచయం చేయటం నిజంగా సంతోషముగా ఉంది, ఇది మాకు గిన్నిస్ ప్రపంచ రికార్డును సంపాదించిపెట్టిందన్నారు. ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ స్వామినాథన్ సుబ్రమణియన్ మాట్లాడుతూ "బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠాన్ని నిర్వహించినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నుండి అందుకున్న గుర్తింపు ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్‌లోని ప్రతి ఒక్కరికీ గర్వించదగ్గ, నిర్వచించదగిన క్షణం. ఒక కంపెనీగా, మేము అంతర్జాతీయ స్థాయిలో చరిత్ర పుస్తకాలలో మా పేరును లిఖించుకున్నాము. వినూత్నమైన , స్థిరమైన సామాజిక-ఆర్థిక కార్యక్రమాల ద్వారా మేము విస్తృతంగా సేవలందిస్తున్న సమాజాలను ఉద్ధరించడానికి కృషి చేయడం కొనసాగించాలనే విశ్వాసాన్ని ఇది ఇస్తుంది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ప్రపంచ రికార్డును నెలకొల్పడం గ్రామీణ సంక్షేమం పట్ల మా అంకిత భావాన్ని పునరుద్ఘాటిస్తుంది. వారి జీవితంలోని పలు దశలలో మా ఆర్థిక పరిష్కారాల ద్వారా ఆర్థిక అవకాశాలను అందించడం ద్వారా సమాజాలను శక్తి వంతం చేయటం కొనసాగించడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుందన్నారు. ప్రపంచ రికార్డులను సాధించడంలో దాని గొప్ప వారసత్వంపై ఆధారపడి, ఒకే రోజులో అతిపెద్ద పశువుల సంరక్షణ శిబిరాలను నిర్వహించినందుకు, గతంలో పశు వికాస్ దినోత్సవాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్, వరల్డ్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించాయి.

## అరాచక గ్రహాధిపతి జగన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శాంతి, సంక్షేమం, అభివృద్ధి అనే వాటికి ఆమడంత దూరంలో ఉంటూ దాడులు, దౌర్జన్యాలకు గట్టి మద్దతు దారుగా నిలిచే అరాచక గ్రహాధిపతి జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు ఆరోపించారు. దేశం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా ఉద్యమాలు, పోరాటాలు చేసే వాళ్ళకంటే, గుండాగిరి, దాదాగిరి, హత్యలు, మానభంగాలకు, భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే రాజకీయ నేరస్థులంటేనే జగన్మోహన్ రెడ్డికి అత్యంత ముద్దు అని ఎద్దేవా చేశారు. దళిత యువకుడు సత్యవర్ధన్ ను వంశీ ఎందుకు కిడ్నాప్ చేశాడు? వంశీ నిజంగా తప్పు చేయక పోతే సత్యవర్ధన్ ను ఎందుకు బెదిరించాడు? ఏ తప్పూ చేయకపోతే గన్నవరం పార్టీ ఆఫీసుపై దాడి చేపించింది నేనే అని వంశీ ఎందుకు ఒప్పుకున్నాడు? ఈ జన్మకు కనీసం ఒక్కసారి కూడా నిజం చెప్పవా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన సీసీ టీవీ ఫుటేజీలు ఉన్నా, గన్నవరం పార్టీ కార్యాయలయంపై వంశీ సైకో గ్యాంగ్ దాడి చేసిన వీడియోలు ఉన్నా,పై దాడులు నేనే చేయించాను అని వంశీ చెప్పిన వీడియోలు ఉన్నా,ఇవేవీ జగన్ కంటికి ఎందుకు కనబడవు అని ప్రశ్నించారు. సజ్జల ఇచ్చిన స్క్రిప్ట్ చూసి కూడా సరిగా చదవలేక, నోరు తిరగని జగన్ రెడ్డికి ఇంకో నోరు తిరగని, తెలుగు అక్షరాలు సరిగా పలకని అవినాష్ సాయం చేయడం చూస్తుంటే జాలిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ. అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకుడు మణి, కుమార్,శివ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## 8న జాతీయ లోక్ అదాలత్

**గూడూరు, మేజర్‌న్యూస్:** మార్చి 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏడవ అదనపు జిల్లా జడ్జి సమ్మె పర్వీన్ సుల్తానా బేగం కోరారు. మంగళవారం గూడూరు రెండో పట్నంలోని కోర్టులో పోలీసు అధికారులు, న్యాయశాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమా



వేశంలో ఆమె మాట్లాడుతూ కక్షి దారులు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని కేసులను రాజీ చేసుకోవాలన్నారు. గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి బి. రాజేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బివి సులోచనా రాణి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.శంకరయ్య, డి.ఎస్.పి గీతా కుమారి, సీనియర్ ఏపీపీ లక్ష్మీనారాయణ, బార్ ప్రెసిడెంట్ భాస్కరరావు, లాయర్లు కోటేశ్వరరావు, ఎస్కె మహబూబ్ బాషా, పోలీసు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశ్రమ ఆధారిత కోర్సు

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు లో రివిట్



ఆర్కిటెక్చర్ ఉపయోగించి 3డి డిజైన్ పై 17-02-25 నుంచీ 20-02-25 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 30 మందీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్‌పర్సన్‌గా ఎ.వి.ఎస్. శివరామ్ విచ్చేసారు. ఎ.వి.ఎస్.శివరామ్ మాట్లాడుతు ఈ కోర్సు రివిట్ ఆర్కిటెక్చర్ అనేది డ్రాఫ్ట్మెన్, నిర్మాణ నిపుణుల కోసం ఆటోడెస్క్ అభివృద్ధి చేసిన ఇంజనీరింగ్ కాన్ఫిగరేషన్, డాక్యుమెంటేషన్ ప్రోగ్రామింగ్ ఫ్రేమ్వర్క్. రివిట్ ఆర్కిటెక్చర్ ఉపయోగించి 3డి డిజైన్ రూపొందించడానికి, సమీకరించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను సమకూర్చడానికి రూపొందించబడింది. రివిట్ ఆర్కిటెక్చర్, బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్‌లు ఆధునిక అవసరాలకు వెన్నెముక, మరియు ఈ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. రివిట్ అనేది ఆర్కిటెక్టు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు విస్తృతంగా ఉపయోగించే బి ఐ ఎం సాఫ్ట్వేర్, ఇది అన్ని విభాగాలు, ట్రేడ్లు తమ పనిని పూర్తి చేయడానికి ఉపయోగించగల ఏకీకృత నమూనాను రూపొందించడానికి ఉపయోగం. రివిట్ అనేది బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బిఐఎం) సాఫ్ట్వేర్, ఇది కమ్యూనికేషన్, సహకారం, ప్రాజెక్ట్ నిర్వహణను మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమం నందు పాల్గొన్న సివిల్ విభాగా ధిపతి డా. కెయుగంధర్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా. జె వి భాస్కర్,ఈవెంట్ కోఆర్డినేటర్ సి.హెచ్, మధుసుధన్ ఈ కోర్సు గురించి విద్యార్థులకు మరికొన్ని విషయాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని సివిసి పార్కులో గూడూరు నాయి బ్రాహ్మణ సంఘం పూర్వ కమీటీ ఆధ్వర్యంలోమంగళవారం గూడూరు పట్టణ నాయీ బ్రాహ్మణ సోదరులు అందరు కలసి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గ సభ్యులను అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు



మంగళపూరి గోపాల్ ఉపాధ్యక్షులు యమ్ డి ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నిడమానూరు శ్రీనివాస్ రావు ను ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యవర్గాన్ని అందరితో చర్చించి తర్వాత ప్రకటిస్తామన్నారు.

## ఆసుపత్రిలో నవజాత శిశువులకు క్యాప్ టవల్స్

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు ప్రాంతీయ వైద్యశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో



రొటేరీ అధ్యక్షుడు రోటేరియన్ బండి శ్రీధర్ రెడ్డి దాతృత్వంతో నవ జాత శుశువులకు క్యాప్ టవల్స్ పంపిణీ చేశారు. మంగళవారం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు అప్పుడే పుట్టిన నవ శిశువులను కప్పేందుకు ఉపయోగపడే క్యాప్ టవల్స్ 20 మంది పిల్లలకు హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ షరేనా చేతుల మీదుగా అందిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి దాత, రోటరీ క్లబ్ అధ్యక్షులు బండి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నవ జాత శిశువులకు క్యాప్ టవల్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఇదే విధంగా రానున్న 4 నెలలు కూడా ఇస్తానని పేర్కొన్నారు. రోటరీ ఇంటర్నేనల్ చేసే అతిపెద్ద సేవ కార్యక్రమం ప్రపంచంలో పోలియో లేకుండా చేయటం అని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు ఈ కార్యక్రమం చేయటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటీరియన్ దశరథరామిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యామ్ యాదవ్, ఏ కిరణ్ చక్రవర్తి, బి రాంప్రసాద్, టి సురేష్, పి రవీంద్ర రెడ్డి , ఎస్‌విఎల్ సుజన్, సెక్రటరీ జిజి నాయుడు హెడ్ నర్స్ గౌరీ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యాంత్రీకరణపై అవగాహన సదస్సు

### దక్షిణ భారత ఆహార శుద్ధి పరిశ్రమల దారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ బాబి




**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** యాంత్రికరణపై స్వీడన్ దేశ ప్రతినిధులతో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని దక్షిణ భారత ఆహార శుద్ధి పరిశ్రమల దారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ బాబి అన్నారు. మంగళవారం చిత్తూరు నగరంలోని స్థానిక కట్ట మంచి బాలకృష్ణా రెడ్డి మ్యాంగోభవన్ నందు జిల్లా పండ్ల పరిశ్రమల దారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫా లావల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పూనే, స్వీడన్ దేశ ప్రతినిధులు పాల్గొన్నారు. గోవర్ధన్ బాబి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అత్యధిక శాతం రైతులు పండించే పంటలలో మామిడి ప్రధానమైనదని రాష్ట్రంలో అత్యధిక శాతం మామిడి పంట ను అందించే ఏకైక జిల్లా చిత్తూరు జిల్లా అన్నారు. జిల్లాలో 1978 సంవత్సరంలో మామిడి పల్ప్ పరిశ్రమలను ప్రారంభించడం జరిగిందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 2008సంవత్సరం నుంచి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రస్తుతం చాలా పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అసెప్టిక్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు



చేయడం జరిగినదని, చిత్తూరు జిల్లాలోని పరిశ్రమలు సుమారు 8 లక్షల టన్నుల మామిడి పండ్లను పల్ప్ చేయడం జరుగుతోందనీ, జిల్లాలో ఉన్నన్ని మామిడి పండ్ల పరిశ్రమలు ఎక్కడ లేవని, ఈ పరిశ్రమంలో ఉత్పత్తిదారులు కూడా ఎప్పటికప్పుడు టెక్నాలజీని పెంచుకుంటూ ఖర్చు తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. ఆల్ఫా లెవల్ వారు నాణ్యమైన సేవలను అందించేలా చూడాలన్నారు. అనంతరం ఆల్ఫా లావల్ స్వీడన్ దేశ ప్రతినిధి పీటర్ నెల్సన్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా జిల్లాలోని మామిడి పరిశ్రమలకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పలు యంత్రా లను సరఫరా చేయడం జరిగిందని, ఈ ఏడాది మ్యాంగో సీజన్ ప్రారంభానికి ముందే పరిశ్రమలలో ఏవైనా సమస్యలు తమతో సంప్రదించి తమ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. పలువురు ఉత్పత్తిదారులు, వారి ప్రతినిధులు తమకున్న సమస్యలను కంపెనీ ప్రతినిధులతో చర్చించి పరిష్కారం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పండ్ల పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో ఆల్ఫా లవర్ కంపెనీ స్వీడన్ దేశ ప్రతినిధులు పీటర్ నెల్సన్, మార్కస్ హాఫ్మాన్ తో పాటు భారతదేశ ప్రతినిధులు శుభా శీస్సు దాస్, ధర్మేశ్, హితేందర్ కుమార్, అతుల్ జోషి, భాస్కర్ ఆనంద్ తదితరులను పండ్ల పరిశ్రమల సమాఖ్య సభ్యులు సత్కరించారు.

## వేతనాల చెల్లింపు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పద్దు

**నగరి, మేజర్‌న్యూస్:** సమ్మె సందర్భంగా ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామినీ నెరవేర్చాలి మున్సి పల్ వర్కర్స్ యూని యన్ గౌరవ అధ్యక్షులు, ఏఐటియుసి జిల్లా



ప్రధాన కార్యదర్శి కోదండయ్య నగరి కమిషనర్‌కు వినతి పత్రం మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు, పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలిని ప్రైవేట్ కంపెనీ/ఏజన్సీలకు అప్పజెప్పొద్దని నగరి మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కోదండయ్య డిమాండ్ చేశారు.నగరి మున్సిపల్ కమిషనర్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌లో ఎన్కాష్మెంట్, మూడు డీఏలు విడుదల చేయాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు పిల్లలకు పిఎఫ్. క్లైములు ఇంతవరకు జరగలేదని వెంటనే పెండింగ్లో ఉన్న పీఎఫ్ డబ్బులు చెల్లించి, చనిపోయిన కుటుంబాలకు పిఎఫ్ తీసుకునేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా సిపిఐ పట్టణ కార్యదర్శి వేలన్, మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి ఏఐటియుసి పట్టణ నాయకులు భాషా శేఖర్ ఏసు, యూనియన్ నాయకులు నాగరాజు, సతీష్, చిన్న, సుబ్రహ్మణ్యం, రవి, హనుమంత కుమార్, రాజేష్, ఎల్లమ్మ, వెంకటమ్మ, శారద పార్వతి పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై కరపత్రాలు ఆవిష్కరణ

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్‌లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం సిపిఎం, సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో దేశాన్ని ప్రజలను కొల్ల గొట్టే కేంద్ర బడ్జెట్”



సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు.నాయకులు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ‘కాకులను కొట్టి గద్దలకు పెట్టడం’ అనేది ప్రజలు వింటున్నారని, ఇప్పుడు ప్రత్యక్షంగా అర్థం కావాలంటే 2025-2026 ఆర్థిక సంవత్సరానికి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ తాజా ఉదాహ రణ అని సామాన్యులను కొల్లగొట్టి కార్పరేట్ శక్తులకు సంపదను సమర్పించుకునే బడ్జెట్ అన్నారు. గత నాలుగేళ్లుగా విశాఖ ఉక్కుపై పోరాడుతున్నా ఆ ఊసే ఈ బడ్జెట్‌లో లేదని, పోలవరం, రాజధాని, మెట్రో రైలు, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ఏ హామీకి పూర్తిస్థాయిలో కేటాయింపులు లేకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు 18, 19 తేదీలలో గూడూరు పట్టణ, ప్రధాన కూడళ్లులోని, బస్టాండ్‌లోని గ్రామీణ ప్రాంత రైతులకు, గ్రామీణ వాసులకు, ప్రయాణికులకు, వ్యాపారస్తులకు, పట్టణ ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు జోగి. శివకుమార్, టి.వెంకటరామిరెడ్డి, బి.వి.రమణయ్య, సురేష్,కాలేషా, జి.శశికుమార్, ఎంబేటి చంద్రయ్య, అడపాల ప్రసాద్, కె.డేవిడ్, బి.మోసే, డి.ప్రసన్న, బి.మహేంద్ర, ముత్యాలయ్య, ఏలీయా, సురేష్, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోట,మేజర్ న్యూస్:** కోట గ్రామంలోని అల్లారెడ్డి వెంకట కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కోటలోని షాదీ మంజిల్ వేదిక జరగనుంది. 1980- 81వ సంవత్సరంలో పదవతరగతి చదివిన విద్యార్థులు దాదాపు 44సంవత్సరాల తర్వాత కలవ బోతున్నారు. ప్రస్తుతం ఆ విద్యార్థులంతా వివిధ రంగాల్లో ఎక్కువమంది ఆర్థికంగా స్థిరపడడం విశేషం. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు అధ్యక్షత వహించనున్నారు. అదే విధంగా పైకార్యక్రమానికి విశిష్ట అతిథులుగా గతంలో కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన ప్రస్తుత విశ్రాంత ఉపాధ్యాయులు రఘురామి రెడ్డి, చిట్టమూరు భాస్కర్‌రెడ్డి, ఎన్. చంద్రశేఖర్, పోలంరెడ్డి శేషమ్మ, నరసింహులు, హాజర వుతున్నట్లు పూర్వ విద్యార్థులు తెలియజేశారు. అలాగే పూర్వ విద్యార్థుల సమ్మేళ నానికి పూర్వ విద్యార్థులందరూ హాజరు కావాలని కోరారు.




## 20న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీన జరుగుతుందని ఎంపీడీఓ అన్నపూర్ణా రావు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కొడవలూరు అననాయంవమ్మ అధ్యక్షతన జరిగే



సమావేశానికి మండల ప్రాదేశిక సభ్యులు, జడ్పిటిసి సభ్యులు, శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. సమావేశంలో తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, వివిధ శాఖలపై సమీక్ష జరుగుతుందన్నారు.

# పేదలందరికీ పక్కా గృహం మంజూరు చేయాలి

## - ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** పేదరిక నిర్మూలనలో భాగంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు ప్రతి పేదవాడికి పక్కా గృహం ఏర్పాటు చేయడం మన ప్రభుత్వ లక్ష్యం అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వెల్లడించారు. మంగళవారం నియోజకవర్గస్థాయిలో గృహ నిర్మాణ శాఖ దొరవారి సత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రివ్యూ సమావేశానికి సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ ముఖ్య



అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి వారికి ప్రభుత్వ గృహం మంజూరు చేయాలని, వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, అధికారులు అర్హులను గుర్తించి, పార్టీలకు అతీతంగా పేదరిక నిర్మూలనలో భాగంగా ప్రతి పేదవాడికి పటిష్టమైన గృహ సముదాయం ఏర్పాటు చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు నియోజకవర్గ స్థాయిలో 7 వేలు దరఖాస్తులు వచ్చినట్లు హౌసింగ్ అధికారులు ఎమ్మెల్యేకి తెలిపారు. ప్రభుత్వం పేదవాడికి భారం తగ్గించేందుకు ఈ వార్షిక సంవత్సరం నుండి నాలుగు లక్షల రూపాయలు కాలనీకి నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇల్లు లేని వారికి కాలనీ మంజూరు చేస్తూ, ఇంటి స్థలం లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు, ఓజిలి, నాయుడుపేట, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాల గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల తాసిల్దార్ శైలకుమారి, ఎంపీడీవో గోవర్ధన్, హౌసింగ్ డిఇ దసయ్య, దొరవారిసత్రం హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ కే.మోహన్ వైస్ ఎంపీపీ గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 21వ తేదీ నుంచి జరగబోవు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వినయ్ చంద్ ఐ.ఏ.ఎస్. ఎండోమెంట్ కమిషనర్ తిరుపతి ఆర్.జె.సి ఏర్పాట్లను పరిశీలించి క్యూలైన్లను భక్తులు ఆలయంలోనికి ప్రవేశించు వెలుపలకు వచ్చు క్యూలైన్ల మార్గాలను పరిశీలించారు. దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ముందుగా శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామి సన్నిధానం వద్ద దేవాదాయ ధర్మాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వినయ్ చంద్ ఐ.ఏ.ఎస్. ఎండోమెంట్ కమిషనర్ తిరుపతి ఆర్.జె.సి వారిని దేవస్థానం కార్య నిర్వహణాధికారి టి.బాపిరెడ్డి శేషవస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, ఈఈ మురళి, ఏ.ఈఓ లోకేష్ రెడ్డి, ప్రోటోకాల్ ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి, కిషోర్. దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకమండలి సభ్యుడు, టీటీడీ ఉద్యోగి మధ్య వివాదం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆలయ మహా ద్వారం ముందు టీటీడీ ఉద్యోగి, పాలకమండలి సభ్యుని మధ్య వివాదం చెలరేగింది. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ మహాద్వారం వద్దకు వచ్చిన పాలకమండలి సభ్యులు నరేష్ కుమార్



మహాద్వారం వద్ద గేటు తీయాలని కోరారు. అందుకు ఉద్యోగి నిరాకరించడంతో ఇద్దరి మధ్య వివాదం తలెత్తింది. పాలకమండలి సభ్యునిగా ఉండి నేను చెప్తే గేటు తీయవా అంటూ రెచ్చిపోయాడు. టీటీడీ ఉద్యోగిపై బూతు పురాణాల దండకం చదివాడు. ఆఫ్ట్రాల్ ఓ ఉద్యోగి నన్ను అడ్డుకొనే ధైర్యం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఈవో, అడిషనల్ ఈవో ఆదేశాల మేరకు ఎవరికి మహాద్వారం గెట్ ద్వారా పంపడం లేదని మీరేమైనా అడగాలంటే వారినే అడగాలని సూచించారు. చివరకు విజిలెన్స్ వీజీఓ సురేంద్ర చౌరవతో వివాదం సర్దు మనిగింది.

## మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తిరుపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి శ్రీ పద్మావతి మహిళా మహిళా విశ్వవిద్యాలయం నందలి 5.70 కోట్ల రూపాయలతో నిర్మించబడిన మల్టి పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను బుధవారం (నేడు) మధ్యాహ్నం 2.15 గం.లకు ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం వి.సి. ఉమ, రిజిస్ట్రార్ రజినీ తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, తహశీల్దార్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## 27 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరు అరెస్ట్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** మంగళవారం కడప జిల్లా, ఉద్దిమ డుగు అటవీ ప్రాంతంలో చొరబడుతున్న కొందరు వ్యక్తులను రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అడ్డుకుని, ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, 27 ఎర్రచందనం దుంగలతో పాటు, ఒక మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు సూచనలు మేరకు, టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి



మార్గనిర్దేశకత్వంలో ఆర్ ఐ (ఆపరేషన్స్) చిరంజీవికి చెందిన ఆర్ ఎస్ ఐ మురళీధర్ టీమ్, కడప జిల్లా ఉద్దిమడుగు అటవీ ప్రాంతంలో స్థానిక అటవీ శాఖ అధికారులు పి.ఇందిర, జి.కిషోర్ కుమార్‌లతో కలసి కూంబింగ్ చేపట్టారు. వీరు ఉద్దిమడుగు వైపు గల ఎర్రచందనము ఎంట్రీ, ఎగ్జిట్, డంపింగ్, లోడింగ్ పాయింట్లను తనిఖీ చేసుకొంటూ వెళ్ళుచుండగా, భాకరాపేట ఫారెస్ట్ సెక్షన్ పరిధిలో జామాయిల్ ప్లాంటేషన్ వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందన మొద్దులను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని టాస్క్ ఫోర్స్ టీమ్ చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు పారి పోయారు. వారిని వెంబడించినన టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఒకరిని అరెస్టు చేశారు. ఆ ప్రాంతంలో 27 ఎర్రచందనం దుంగలు, మోటార్ సైకిల్ స్వాదీనం చేసుకున్నారు. పారిపోయిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ కేసును ఎస్ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపీ సీఎం రమేష్‌కి ఘన స్వాగతం పలికిన బీజేపీ నేత కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ నేత, అనకాపల్లి ఎంపీ, సెంట్రల్ రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ పుట్టినరోజు సందర్భంగా లోటస్ గ్రాండ్ హోటల్ లో ఘనంగా పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఘనంగా ఏర్పాటు చేశారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న సీఎం రమేష్ కి శ్రీకాళహస్తీశ్వరా స్వామీ వారి శేషవస్త్రంతో సత్కరించి స్వామీ వారి తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఎయిర్పోర్ట్ లో ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్, దుశ్శాలవులతో, గజపూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బీడీ బాలాజీ, నవీన్ రాయల్, అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, బగిర్తీ వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, సూర బిందు కుమార్, గిరిధర్ సాయి, చైతన్య రాయల్, నానీ, పేట సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బీజేపీని విస్తరిద్దాం : జిల్లా నేతలు

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** జిల్లాలో పార్టీని విస్తరిద్దాం. బిజెపి బలపడే అవకాశం తిరుపతి జిల్లాలో నిండుగా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిద్ధం కావాలని మండలంలో బిజెపి కమిటీలను పట్టిష్టంగా నిర్మాణం చేసుకొని ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని ఏప్రిల్ 6 బిజెపి సంస్థాపన దినోత్సవం పురస్కరించుకుని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 జండాదిమ్మెలు ఏర్పాటు చేయడానికి కార్యక్రమాల్లో ఇస్తారని, ప్రతి మండలంలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకో వాలని జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశంలో అన్నారు. సంస్థగత విషయాలు భవిష్యత్ కార్యక్రమాల గురించి రాష్ట్ర సంగటనా ప్రధాన కార్యదర్శి మధుకర్, ప్రైవేట్ హోటల్లో జరిగిన తిరుపతి జిల్లా నూతన మండల అధ్యక్షులు సమావేశం జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కోలా ఆనంద్, ముని సుబ్రహ్మణ్యం, చంద్రప్ప, విశ్వనాథ్, వరప్రసాద్, రావు, వరప్రసాద్, పొన్నగంటి భాస్కర్ పాల్గొన్నారు.



## శివయ్య సేవలో కొవ్వూరు ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు నెల్లూరు జిల్లా కొవ్వూరు నియోజకవర్గం శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి విచ్చేశారు. వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపి రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.



# ఎన్‌టిఆర్ వైద్య సేవలలో నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్



**- ఆరోగ్య మిత్రాలు పేషంట్ లకు వైద్య సేవలు అందించడంలో పూర్తి సహాయ సహకారాలు అందించండి**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా సేవలందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు ఎన్ టి ఆర్ వైద్య ఎన్సేవ ట్రస్ట్ ద్వారా సేవలందించే ఆరోగ్య మిత్ర లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, సి హెచ్ సి లు, నెట్వర్క్ ఆసుపత్రులలో ఎన్టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా పేషంట్ లకు వైద్య సేవలు పొందడంలో ఆరోగ్యమిత్రలు పూర్తి సహాయ సహకారాలు అందించి వారి తోడ్పాటును అందించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం తగదని తెలిపారు. నెట్వర్క్ ఆసుపత్రులలలో ఎన్టిఆర్ వైద్యసేవ ద్వారా వైద్య సేవలు పొందేందుకు వచ్చే పేషంట్ల నుండి సంబంధిత యాజమాన్యాలు నగదు రహిత వైద్యం అందించేలా ఆరోగ్యమిత్రలు చర్యలు చేపట్టాలన్నారు. నగదు రహిత వైద్యం పొంది డిశ్చార్జ్ అయిన పేషంట్ల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు సంబంధిత ఏఎన్ఎం లకు సమాచారం అందించి వారి వారికి సంబంధించిన సమాచారాన్ని యాప్ నందు అప్ లోడ్ చేసేలా ఆరోగ్యమిత్రలు సమన్వయం చేసుకోవాలని, ఈ విషయంలో మెడికల్ ఆఫీసర్ల సహకారంతో ముందుకు వెళ్లాలని ఎన్టిఆర్ వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటర్ డా.సుదర్శన్ ను ఆదేశించారు. ఆరోగ్య మిత్రలు సమయపాలన పాటించాలని, విధులను బాధ్యతతో సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

# వ్యాపారస్తులు ఆహార భద్రతను తప్పక పాటించాలి

**- ఆహార విక్రయాలలో కల్తీలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు....**
**- ప్రభుత్వ అనుమతులు ఉంటేనే ఆహార విక్రయాలు ఉండాలి....**
**- ఆహార భద్రత అధికారి నాగేంద్రబాబు**

**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** ఆహార విక్రయాలకు సంబంధించిన వ్యాపారస్తులు తూచా తప్పకుండా ఆహార భద్రత నియమాలను పాటించాలని అలాకాకుండా ఇష్టానుసారం ఆహారాన్ని విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి నాగేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆహార భద్రత శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు ఆహార భద్రత లో భాగంగా జిల్లా కేంద్రమైన చిత్తూరు నందు నిత్యం ఆహార విక్రయాల పై తనిఖీలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ఆహార విక్రయదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఆహార భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. హోటల్‌గాని ఇతర ఫాస్ట్ ఫుడ్ వంటి విక్రాయాలలో ఎలాంటి కల్తీలకు పాల్పడకుండా ఆహారాన్ని విక్రయించాలన్నారు. కల్తీలకు పాల్పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే చర్యలు తప్ప ఉన్నారు. ఆహార విక్రయాలకు సంబంధించి తమ శాఖ అనుమతులు తప్పకుండా తీసుకోవాలన్నారు. అనుమతులు లేని విక్రయాలపై తరచూ దాడులు నిర్వహిస్తారన్నారు. దాడుల్లో పట్టుబడితే జరిమానాతో పాటు కోర్టుకు



కూడా వెళ్లవలసి ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అలాగే రోడ్ల వెంబడి చిరు వ్యాపారస్తులు సైతం విచ్చలవిడిగా ఎలాంటి పరిశుభ్రత పాటించకుండా ఆహార విక్రయాలను విక్రయించ రాదన్నారు. హోటల్ యాజమానులు వారు వంటను వండించే వంటశాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు వంటకు వినియోగించే ఆహార సరుకులను ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యతతో కూడిన వస్తువులతో తయారుచేసిన ఆహార పదార్థాలను విక్రయించే విధంగా చూసుకోవాలన్నారు. ఒక్కరోజు వండిన ఆహార పదార్థాలను మరుసటిరోజు విక్రయించే పద్ధతికి స్వస్తి పలకాలని సూచించారు. తాను ఆహార భద్రత అధికారిగా బాధ్యతలు స్వీకరణ చేపట్టినప్పటి నుండి జిల్లా కేంద్రంలో వివిధ రకాల వ్యాపారస్తుల నుండి 224 శాంపుల్స్ ను తనకు అందిన ఫిర్యాదుల మేరకు సేకరించారని, అందులో 8 మందికి సంబంధించి క్రిమినల్ కేసులు నమోదు చేశారని, మరో 10 మంది వ్యాపారస్తులకు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ఇకపై తమ శాఖ దృష్టికి కల్తీ ఆహార విక్రయాలకు సంబంధించి ఫిర్యాదులు అందితే తక్షణం అటువంటి విక్రయ స్థావరాలపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అధిక లాభాలకు ఆశపడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఎట్టి పరిస్థితులలో అలాంటి వారిని విడిచిపెట్ట కూడదని తక్షణ చర్యలు చేపట్టాలని తమ శాఖ కమిషనర్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారని ఆయన పేర్కొన్నారు.

# ఆధార్ నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలి

## - కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆధార్ కార్డు నమోదులోను, అప్డేషన్ లోనూ తప్పులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. తప్పుడు సమాచారాన్ని అప్లోడ్ చేసే ఆపరేటర్ల పై పెనాలిటి వేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆధార్ నమోదు పై జిల్లా కమిటీ తో సమావేశం నిర్వహించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు, వైద్య ఆరోగ్య శాఖ, ఐ.సి.డి.ఎస్. జి.ఎస్.డబ్ల్యు. పోస్టల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలన్నీ పని చేయాలన్నారు. జిల్లాలో కొత్తగా జన్మించిన శిశువుల ఆధార్ ఎన్రోల్మెంట్, దీనికి సంబంధించి బర్త్ రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్రోల్మెంట్ అనే విధానాన్ని అవలంబించి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వారు మరియు ఆధార్ ఎన్రోల్మెంట్, జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు




ఇంకా 61998 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలు ఆధార్ ఎన్రోల్మెంట్ చేసుకోవాల్సి ఉందని అన్నారు. ఐదు సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్యలో 77358, జరగాల్సిన మొదటిసారి మానడేటరీ బయో మెట్రిక్ అప్డేట్, 16 నుండి 18 సంవత్సరాల మధ్యలో 103622 జరగాల్సిన రెండవసారి మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ వంటివి పూర్తిచేసి విద్యార్థులకు నీట్, జె ఈ ఈ ఇతర ఇతర పరీక్షలకు అడ్డంకులు లేకుండా చేయాలన్నారు. 17 సంవత్సరాలకు పైబడి మాండేటరీ బయోమెట్రిక్ పెండింగ్ 180980 ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు వారిచే నిర్వహించబడుతున్న 9 రకాల స్టేట్ హోల్డర్స్ ఆధార్ సెంటర్లలో ఉన్న ఆపరేటర్లను ప్రతినెల అవగాహన సదస్సులు నిర్వహించడం, తప్పుడు డాక్యుమెంట్లను అప్లోడ్ చేసి ఆధార్ సర్వీసులు అందించిన వారిపై అపరాధ రుసుమును విధించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న వివిధ రకాల ఆధార కిట్లు అన్ని వర్కింగ్ కండిషన్‌లో ఉండేటట్లు చూడాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆధార్ సెంటర్ లను జిల్లా యంత్రాంగం తనిఖీ చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించి ఉన్న వాటిపై తగు చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్కూల్స్, కాలేజీల్లో ఆదర్శ స్పెషల్ క్యాంపులు నిర్వహించి మాండేటరీ బయోమెట్రిక్‌లో ఉన్న పెండింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశం లో డిఆర్ఓ నరసింహులు, డిపిఓ సుశీల దేవి, తిరుపతి డి ఎల్ డి ఓ జీ.వి నారాయణరెడ్డి, (యు వై డి ఐ హైదరాబాద్ రీజినల్ ఆఫీస్) అసిస్టెంట్ మేనేజర్ దామోదర్, డి.ఆర్.డి.ఏ. పి.డి శోభన్ బాబు, ద్వామా పి.డి శ్రీనివాసరావు, ఎల్ డి ఏం విశ్వనాథ రెడ్డి, సూళ్లూరుపేట డి ఎల్ డి ఓ జాల్ రెడ్డి, కాళహస్తి డి ఎల్ డి ఓ సుస్మిత, గూడూరు డిఎల్‌డివో వాణి, మహిళ పోలీస్ డిఎస్పి శ్రీలత, పోస్టల్ శాఖ నాగరాజు, డిస్టిక్ కోఆర్డినేటర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికుల దీక్షకు ఎంపీ గురుమూర్తి సంఘీభావం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రేణిగుంట - తిరుపతి మార్గంలోని సి. ఆర్.ఎస్ ఎదుట మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. కార్మికుల న్యాయమైన హక్కుల తీర్చే విదంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బాబు, చైర్మన్ సదాశివరెడ్డి కార్మికుల సమస్యలపై మెమరాండంను ఎంపీ, ఎమ్మెల్సీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్మికుల వెన్నుగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రైల్వే కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర రైల్వే శాఖా మంత్రికి నివేదించనున్నట్లు తెలియజేశారు. తిరుపతి నగరంలో ప్రస్తుత జనాభా అయిదు లక్షల కంటే ఎక్కువ ఉందని, ఇంటి అద్దె కూడా ఎక్కువగా ఉన్న దృష్ట్యా తిరుపతి పట్టణాన్ని "జడ్" కేటగిరి నుండి "వై" కేటగిరికి మార్పు చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకి ఉపయుక్తంగా ఉంటుందని ఇందుకు సంబంధించి ఇది వరకే కేంద్ర ప్రభుత్వానికి నివేదించమని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైల్వే కార్మికుల డిమాండ్లు న్యాయబద్ధమైనవని, వాటి పరిష్కారానికి పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు.



# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

**- మార్చి 17 నుండి 31 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలు**
**- జిల్లాలో 164 కేంద్రాల్లో హాజరు కానున్న 28656 మంది విద్యార్థులు..**
**- ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు చేపట్టాలి.**
**- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలి..**
**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని, ఎక్కడ కూడా మాస్ కాపింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, డి ఆర్ ఓ నరసింహులు, డి ఈ ఓ కె వి ఎన్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ప్రభాకర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మార్చి 17 నుండి 31 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా పత్రాలు భద్రపర్చే కేంద్రంలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ , 17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 164 కేంద్రాల్లో 28656 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ పదవ తరగతి చదువుతున్న 1019 మంది విద్యార్థులకు గానూ 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయమని తెలిపారు.ఓపెన్ స్కూల్స్ పదవ తరగతి పరీక్షలు మార్చి 17 వ తేది నుండి 28 వ తేది వరకు, ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి అని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు



చేశామని తెలిపారు. ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ మార్చ్ 3 వ తేది నుండి 15 వ తేది వరకు ఉదయం 9 గంటల నుండిమధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. ఇంటర్మీడియట్ చదువుతున్న 2838 విద్యార్థులకు గాను14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని, సంబంధిత సమయాలను ముందుగా పత్రికా ముఖంగా తెలియజేయాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, 6 ఫ్లయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. 10 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లును నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాలతో పాటు స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగు నీరు, పారిశుధ్యం ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమీషనర్లకు, డిపిఓకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద, స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓ కు సూచించారు. ఈ సమావేశం లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ గురుస్వామి రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్, డిప్యూటీ ఈవో బాలాజీ, జిల్లా రవాణా శాఖ అధికారి మురళీ మోహన్, డిపిఓ సుశీలాదేవి, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీ ఇందిరమ్మ కాలనీలో ఉన్న మహమ్మద్ బాష,అహ్మద్ బాషా లకు నిత్యావసర సరుకులను దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇర్షాద్, టీడీపీ రాజంపేట పార్లమెంట్ యువత ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వీరికి పెన్షన్ రాలేదని, ఇళ్లు గడవడం కష్టతరంగా మారిందని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీంతో ముందుగా వారి కుటుంబానికి అండగా ఉండేందుకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీరి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి మహమ్మద్ బాషా, అహ్మద్ బాషా లకు పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గౌస్ పీర్ ఖాన్, దివ్యాంగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి మహ్మదలీ, నాయకులు ఆనందరాజు, అబ్దుల్ రహమాన్, దిలీప్, అనీఫ్ పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23న చౌడేపల్లి ఉన్నత పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు బెంగళూరులోని వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే పలు వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించబడును అన్నారు గుండె సంబంధిత వ్యాధులు క్యాన్సర్ దీర్ఘకాలిక కీళ్లు ఎముకల నొప్పులతో బాధపడే వారు ఈ శిబిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ఆయుష్మాన్ భారత్ పిఎం జేఏవై ద్వారా ఉచిత శాస్త్ర చికిత్సలు చేయబడునున్నారు అంతేకాకుండా ఈసీజీ ఏకో పరీక్షలు శిబిరంలో ఉచితంగా నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## రాయితీపై కవర్లు పంపిణీ



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మామిడి పంటలో నాణ్యత కోసం రాయితీపై కవర్లు పంపిణీ చేయనున్నట్లు ఉద్యానవన శాఖ అధికారి సంతోషి కుమారి మంగళవారం స్థానిక ఉద్యానవన కార్యాలయంలో తెలిపారు ఆమె మాట్లాడుతూ రైతులు మామిడి దిగుబడిలో కాయ నాణ్యత కోసం తొడిగేందుకు కవర్లు అవసర పడతాయి అన్నారు ఈ కవర్లను ప్రభుత్వం రాయతీ పోను ఒక్క రూపాయి కె అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వర్క్ షాప్ పై రెండు రోజులు శిక్షణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశిక్షణ సంస్థ, కార్వేటినగరం ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఉపాధ్యాయులకు తరగతి లో బోధన అభ్యసన ప్రక్రియలలో ఎదురయ్యే సమస్యలపై యాక్షన్ రీసెర్చ్ నిర్వహించుటకు ఎంపిక చేసిన 69 మంది కి రెండు రోజుల కార్యశాల (వర్క్ షాప్) బుధవారం ఉదయం9:30 గంటలకు జిల్లా విద్యా శిక్షణ సంస్థ, కార్వేటి నగరం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపిక చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరుకావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ ఒక ప్రకటన తెలిపారు.

## బీసీ కార్పొరేషన్ లోన్లపై బ్యాంక్ అధికారులతో సమీక్ష



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ సంబంధించి ఇండియన్ బ్యాంక్ పరిధిలో ఉన్న లబ్ధిదారులపై ఎంపీడీవో చంద్రమౌళి ఇండియన్ బ్యాంకు సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. కార్వేటినగరం నందు సంబంధిత బ్యాంకు అధికారుల సమక్షంలో పరిశీలించి ధృవీకరించడమైనది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిబ్బంది బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని బసవరాజాఉన్నత పాఠశాల నందు అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఎం ఈ ఓ. చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డప్ప, ఐసిడిఎస్ ఆఫీసర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాల విద్యను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలకు 120 రోజుల కోర్స్ ను ఆరు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వసుంధర, సుబ్రహ్మణ్యం వెంకటరమణారెడ్డి ప్రసాద్, సర్వేశ్, సుగుణ, కల్పన ఇంద్రాణి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్వేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా జగన్



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం పలమనేరు ఫుట్వేర్ నూతన అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో పలమనేరు ఫుట్వేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా జగన్, వైస్ ప్రెసిడెంట్ గా జాకీర్, ట్రెజరర్ గా దాదు, సెక్రటరీగా అతిక్ బాయ్, జాయింట్ సెక్రటరీగా మహబూబ్ బాషా, అడ్వైజర్ గా రమేష్ వీరందరినీ ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ.... ఫుట్వేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషదాయకమని అన్నారు. మా సమస్యలన్నీ పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఫుట్వేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే తమ లక్ష్యం



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే తమ లక్ష్యం అని “శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్”వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ తెలిపారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు 45 రోజులపాటు స్కిల్ డెవలప్మెంట్ కోర్సుతో ఉచితంగా శిక్షణ కల్పించి కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ నెలలో 29 మందితో స్థానిక తనపల్లి క్రాస్ వద్ద గల తాజ్ హోటల్ నందు శిక్షణా తరగతులు ప్రారంభించడం జరిగిందన్నారు.కోర్సు పూర్తి చేసుకున్న 29 మంది యువతకు వివిధ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల్లో ఇంటర్వ్యూ ద్వారా సెలెక్ట్ అయ్యి ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.ఇందులో తిరుపతిలోని తాజ్ హోటల్ నందు హాస్పిటాలిటీ సెక్టర్ నందు ఐదుగురు, రిలయన్స్ ట్రెండ్స్ రిటైల్ నందు నలుగురు,జూడియో రిటైల్ నందు ఇద్దరు,ఏ2బి హోటల్ లోని హాస్పిటల్ నందు ఆరుగురు, వర్క్ ఫ్రం హోం బిపిఓగా ఒకరు, మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ గాజుల మండ్యంలో ఒకరు, సెల్ఫ్ ఆంట్రిపెనర్గా ఒకరు, చెన్నై లో ఆల్ సెట్ బిజినెస్ బిపిఓ లుగా ముగ్గురు, బెంగళూరులోని కేఫ్ ఉడిపి రుచి హాస్పిటల్ నందు ఐదు మందితో కలిపి మొత్తం 29 మంది ఉద్యోగ ఉపాధి పొందడం జరిగిందని ఆయన వివరించారు.ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయ్యి ఉద్యోగంలో జాయిన్ అవుతున్న వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.అలాగే వారందరికీ చక్కటి శిక్షణ కల్పించి ఉద్యోగం రావడానికి కృషిచేసిన మధుసూదన్,అదేవిధంగా ఈ అవకాశాన్ని కల్పించిన ట్రస్ట్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని లోకాచారి సురేష్ అన్నారు.

## సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

### – మైనార్టీ నేత షాకీర్ ఆలీ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మైనారిటీ శాఖ మంత్రి ఎండి పరూక్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ ముస్లింలు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇమామ్ మౌజన్‌లకు ప్రతినెల గౌరవ వేతనం నెలకు ఇమాములకు. 10 వేలు. మౌజనులకు. 5 వేలు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగింది. 2024-25 ఏడాదికి గాను రూ.45 కోట్లు మంజూరు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2024 ఏప్రిల్ నుంచి ఇమామ్ మోజన్ 6 నెలలకు గాను గౌరవ వేతనం చెల్లించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా షాకీర్ అలీ మాట్లాడుతూ రంజాన్ నెల ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లిం సోదరులకు తీపి కబురు తెలిపారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇమామ్ మోజనుల జీతాలు కూడా ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులు గాని అభివృద్ధి గాని జరగలేదని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడమే ఇమామ్ మోజోన్లకు ఈ ఆరు నెలల జీతాలను విడుదల చేయడం జరిగింది. రాష్ట్రంలో ఇమామ్, మోజాన్‌లు అప్లై చేసుకొని మసీదులు ఏమైనా ఉంటే వక్ఫ్‌బోర్డు ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు కూడా అవకాశం ఇచ్చారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పులిగుంటీశ్వర స్వామి దేవాలయం వద్ద మహాసముద్రం రామ కృష్ణారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్, చిత్తూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు అపోలో హాస్పిటల్ వైద్యాధికారులచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో మొత్తం 156 అన్ని రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే పులిగుండు వద్ద మహాసముద్రం దినేష్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంకు మంచి స్పందన వచ్చింది. 20 మంది యువకులు 300 మిల్లీల చొప్పున రక్తం దానం చేశారు. చిత్తూరు మాజీ ఎంపీ మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర రెడ్డి శిబిరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మహాసముద్రం ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామన్నారు. ఇదే పులిగుండు వద్ద ఏప్రిల్ లో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జి దొరస్వామి యాదవ్, వైసిపి మాజీ మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు గోవిందరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి చక్రవర్తి నాయుడు, సర్పంచులు దూది వెంకటేష్, జయ చంద్రారెడ్డి, వైద్యాధికారులు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్త కన్నప్పకు విశేష పూజలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి భక్త కన్నప్ప కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామికి ప్రత్యేక అభిషేకంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. భక్తకన్నప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలూరు రమేష్, ముని కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు




**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లిలో గల ఉన్నత పాఠశాల నందు అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులను ప్రారంభించారు. మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆరురోజులు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. విద్య మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎం ఈఓ కేశవరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఐసిడిఎస్ ఏసి డిపిఓ అమర జ్యోతి రిసోర్స్ పర్సన్ రవీంద్ర వీరకుమార్ మురళి ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన రమాదేవి సమావేశంలో పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో 3-6 ఏళ్ల పిల్లల విద్యాభివృద్ధికి సమగ్ర అభివృద్ధికి తోడ్పడే అంశాల గురించి శిక్షణ ఇచ్చారు. ఇందులో మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్వీయు వీసీ స్థానం బీసీలకు కేటాయి

### -అక్కినపల్లి లక్ష్మయ్య డిమాండ్




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి ప్రత్యేక గుర్తింపు ఉందని, అటువంటి యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ (వీసీ)గా బీసీ సామాజిక వర్గాలలో ఎవరో ఒకరికి కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని"బిసి సంఘర్షణ సమితి" నాయకుడు అక్కినపల్లి లక్ష్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తిరుపతి ప్రెస్క్లబ్లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్వీ యూనివర్సిటీ ప్రారంభించిన నాటి నుండి ఇప్పటివరకు..వీసీగా బీసీలకు స్థానం కల్పించలేదని ఏడాది రాష్ట్ర ప్రభుత్వం సముచితమైన నిర్ణయం తీసుకుని బీసీలకు స్థానం కల్పిస్తే.. బీసీలకు ప్రాధాన్యత కల్పించినట్లుగా ఉంటుందన్నారు. బీసీలలో బాగా చదువుకుని, పరిపాలనా దక్షత కలిగిన మేధావులు ఉన్నారని,దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు తగు నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.బుధవారం తిరుపతికి విచ్చేయనున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ను కలిసి వినతిపత్రం అందజేయున్నట్టు వారు తెలిపారు. సమావేశంలో బుసగాని లక్ష్మయ్య యాదవ్,అశోక్ సామ్రాట్ యాదవ్, సాకం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన నేరస్తులకు అండగా జగన్ రెడ్డి : జిల్లా టిడిపి నాయకులు




**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కరుడుగట్టిన వైకాపా నేరస్తులకు మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. మంగళవారం చిత్తూరు నగరంలోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్‌తో పాటు చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్‌లు మాట్లాడుతూ ఒక దళితున్ని కిడ్నాప్ చేసి, చిత్రహింసలు గురిచేసిన వల్లభనేని వంశీ అనేటువంటి ఒక కరుడుగట్టిన నేరస్థున్ని ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వయాన విజయవాడ జిల్లా జైలుకు వచ్చి ప్రమర్శించడం నేరస్తులను ప్రోత్సహించడం అవుతుందన్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ చేతులో దారుణంగా చిత్రహింసలకు గురైనటువంటి దళితుల్ని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రాకపోవడం దురదృష్టకరం అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడితే నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అని ఊదరగొట్టడం తప్పించి మరొకటి లేదని, ఒక దళితున్ని కొట్టి చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబుని వెనకేసుకొచ్చారే కానీ, డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ రోజైనా పరామర్శించి ఆదుకున్న సందర్భం ఉందా అని, మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేటువంటి వంశీని జగన్ రెడ్డి వెనకేసుకుని వస్తున్నారని, తన హయాంలో జరిగినటువంటి నరమేధాన్ని ,అరాచకాన్ని మరిచిపోయి శ్రీరంగనీతులు వల్లిస్తున్నారని వంశీ గన్నవరం నియోజకవర్గంలో చేసినటువంటి దాడులు, హత్యాయత్నంలు, హత్యలు, ఇసుక స్మగ్లింగ్, అక్రమ గ్రనేట్ మాఫియా, వీటన్నిటికీ జగన్ రెడ్డి బాధ్యత వహించాల్సిందేనని, తన హయాంలో ఇంత పెద్ద అరాచకాన్ని సృష్టించి రాష్ట్రంలో పేరు మోసినటువంటి క్రిమినల్ గ్యాంగ్ నడిపినటువంటి వ్యక్తి వల్లభనేని వంశీ, అటువంటి వ్యక్తిని పరామర్శించి నేనున్నాను అని భరోసా ఇవ్వడం చూస్తుంటే రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డి వ్యూహం ఏదో అర్థమవుతుందని, మాట్లాడితే వైసీపీ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి ధైర్యంగా ఉండండి చెబుతూనే తానే రాష్ట్రంలో లేకుండా బెంగళూరులో ఉంటున్నారని, ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి తన పందా మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని రా ష్ట్రంలో రెడ్ బుక్ పాలన కేవలం రౌడీలుకి, గూండాలకి, సంఘవిద్రోసక్తులకే వర్తిస్తుందని, మంచివారికి ఎప్పుడు గుడ్ బుక్ పరిపాలన అందిస్తాం అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగు రైతు కార్యదర్శి బాబు నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షబ్బీర్ భాష, సురేష్, రవి తులసి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులపై అవగాహన కలిగి ఉండాలి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** వృత్తి విద్యా కోర్సులపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని మధ్యప్రదేశ్ రాష్ట్రం, రాయపూర్ పీఎం శ్రీ కార్యాలయ పరిశీలనాధికారి, మదింపు అధికారి అజిత్ మిశ్రా సూచించారు. పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించారు. వృత్తి విద్య – రిటైల్ ప్రాక్టికల్స్ సంబంధించి వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మోహన్ రెడ్డి తో చర్చించారు. రెండు రోజుల పాటు 26 మంది పదో తరగతి విద్యార్థుల వృత్తి విద్య సర్టిఫికెట్ లు, విద్యార్థులు తయారు చేసిన ఫోర్ట్ ఫోలియో ప్రదర్శన లను పరిశీలించారు. విద్యార్థులకు వైవా అంశాల ను పరిశీలించి, మదింపు చేశారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు శశి కుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేలుము దొడ్డిలో వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మేలుదొడ్డి పంచాయతీ మేలుము దొడ్డి గ్రామం నందు పిఎంకె ఎస్ వాటర్ పథకం అభివృద్ధిలో భాగంగా కేంద్ర రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశానుసారం మంగళవారం మేలుము దొడ్డిమైక్రో వాటర్ షెడ్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధురి మాట్లాడుతూ ప్రతి నీటి బిందువు సంరక్షించినప్పుడు సంపద కలిసి వస్తుంది అన్నారు. వాన నీటి రక్షణ పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి వాటర్‌షెడ్ ధనంజయ వర్మ ఎన్.ఆర్.ఇ.జి ఎస్ ఏ పి ఓ శివశంకర్ డిడబ్ల్యూఎంఏ సూపర్ డెంట్ వెంకటరామిరెడ్డి వాటర్ షెడ్ చైర్మన్ ఆర్ రెడ్డప్ప రెడ్డి వాటర్ షెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సునీత హత్యకు కారణమైన నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి

**- మహిళా సంఘం జయంతి డిమాండ్**

**పలమనేరు మేజర్‌న్యూస్ :** పలమనేరు మండలం టీ వడ్డూరులో మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారం చేసి గర్భవతిని చేసి ప్రాణాలు తీసిన నిండితులను వెంటనే అరెస్ట్ చేసి జైలు పంపించాలి మహిళా సంఘం డిమాండ్ 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని ని పలుమార్లు లైంగికంగా వాడుకొని 9 నెలల గర్భవతిని చేసి రక్త హీనతతో డెలివరీ కావడం కష్టమై చనిపోవడం సభ్య సమాజం సిగ్గుపడేలా వుంది. దీనికి కారుకులైన మంజు నవీన్ హరిత రోజాలను వెంటనే అరెస్ట్ చేయాలని కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటన జరగకుండా ఉండాలని మహిళా సంఘాలు కోరారు. ఈ గ్రామంలో ఇది కొత్త కాదని ఈ గ్రామంలో ప్రజలు వాపోతున్నారు. రెండుసార్లు గతంలో కూడా ఇలాంటిగతంలో కూడా జరిగినది చోటు చేసుకున్నా ఎవరికి చెప్పుకున్నా న్యాయం జరగలేదని ప్రజలు వాపోతున్నారు. ఇది మూడోసారి ఘటన జరుగుతున్నది ఇంకనైనా మహిళలకు రక్షణ కల్పించాలని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నామని ఆడ పిల్లలు వున్న తల్లి దండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి సునీత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నాము వాళ్లకు వాళ్లకు న్యాయం జరగకపోతే ఉద్యమం చేపడతామని. వెంటనే స్పందించి నిందితులను అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలి, గ్రామంలో ఇలా జరగడంపై విచారణ జరిపి వాటి ,సునీత కుటుంబాన్ని ఆధుకోవడానికి ప్రభుత్వం తక్షణమే అన్ని చర్యలు చేపట్టాలి. ఆర్ జయంతి మహిళా అధ్యక్షురాలు టౌన్ నుండి గిరిధర్ గుప్తా రాజా సుధాకర్ మహిళా సంఘం ధనమ్మ అమరమ్మ పాల్గొన్నారు.



## శిక్షణ తరగతులతో కళకళలాడుతున్న మహిళ ప్రాంగణం



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** స్థానిక తిరుచానూరు రోడ్డులోని నందమూరి తారకరామారావు నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికార కేంద్రం (మహిళా ప్రాంగణం) ఉచితంగా స్వయం ఉపాధి కోసం శిక్షణ తీసుకునే మహిళలతో కళకళలాడుతోంది. చదువుకున్న నిరుద్యోగ మహిళలు,అలాగే చదువు లేని మహిళలకు చేతి వృత్తుల ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఫర్జానా ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఈనెల 5వ తేదీ కలెక్టర్ నేతృత్వంలోని "సంకల్ప్"వారి సహకారంతో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ ట్రైనీ,ఏడవ తేదీ బ్యూటీ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్, పదవ తేదీన ఫ్యాబ్రిక్ కట్టర్ కోర్సులకు మూడు బ్యాచులు ప్రారంభమయ్యాయి. ఒక్కో బ్యాచ్ కు 30 మంది చొప్పున మొత్తం మూడు బ్యాచ్ లకు కలిపి 90 మంది మహిళలు వివిధ కోర్సులకు ఉచితంగా శిక్షణ తీసుకుంటున్నారు. తరగతులు ఉదయం 9-30 నుండి సాయంత్రం 4-30 వరకు మూడు బ్యాచులుగా కొనసాగుతాయి. ఈ కోర్సుల కాల పరిమితి రెండు నెలలు ఉంటుంది. బ్యూటీ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్,ఫ్యాబ్రిక్ కట్టర్ కోర్సులను ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీ ఎస్ ఎస్ డిసి) నుండి విచ్చేసిన ప్రతినిధులచే మహిళలకు ఉచితంగా శిక్షణ అందజేస్తారు. ఈ విధంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా ఎదగడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయి. కావున చదువుకున్న నిరుద్యోగ మహిళలు,అలాగే చదువు లేకపోయినా చేతి వృత్తి ద్వారా ఆర్థిక స్వాలంభన పొందడానికి మహిళలందరూ ముందుకు రావాలని మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఫర్జానా పిలుపునిచ్చారు.

## విద్యుత్ వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్పు నిర్మించుకోండి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** గృహ విద్యుత్ వినియోగదారులందరూ సోలార్ రూపు టాప్పు నిర్మించుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. మంగళవారం స్థానిక శ్రీశక్తి భవన కార్యాలయంలో వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ అధ్యక్షతన సంఘమిత్ర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంలో సోలార్ రూఫ్ టాప్పు నిర్మించుకోవచ్చును అన్నారు. వీటిని ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్కు 30 వేలు,రెండు కిలోవాటుకు 60 వేల రూపాయలు, మూడు కిలోవాటుకు 78,000 వేల రూపాయలు ఈ పథకంలో సబ్సిడీ ఉంటుందని ఆయన వివరించారు. ఇంటి పైకప్పులో సోలార్ ఏర్పాటు చేసుకోవడం వల్ల విద్యుత్ బిల్లులు కూడా గణనీయంగా తగ్గించుకోవచ్చు అన్నారు. ఎంఈఓ రవి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమంలో నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పించాలన్నారు అలాగే పాఠశాలలో పిల్లల హాజరు 70 శాతం ఉంటేనే తల్లికి వందనం పథకం వర్తిస్తుందన్నారు. ఉపాధి ఏపీవో కృష్ణయ్య మాట్లాడుతూ ఇంట్లోనే వ్యర్ధ జలాలను రోడ్లపైకి వదిలేయకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని కోరారు. ప్రస్తుతం ఒక్కో ఇంకుడు గుంత నిర్మాణానికి 5500 రూపాయలు మంజూరు చేస్తామన్నారు. వ్యర్ధ జలాలను ఇంకుడు గుంతలోకి మళ్లించడం వల్ల పరిసరాలు పరిశుభ్రతతో పాటు దోమలు వృద్ధి చెందే అవకాశాలు లేవన్నారు. ఈ సమావేశంలో వెలుగు కోఆర్డినేటర్లు పయని, శివకుమార్,మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటేశ్వరి, అకౌంటెంట్ కాంచన పలువురు సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## అంజుమన్ కమిటీ సమావేశంలో పాల్గొననున్న చల్లా బాబు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తాజ్ మహల్ సినిమా థియేటర్ వెనుక వైపు ఉన్న అంజుమన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించు అంజుమన్ కమిటీ సమావేశమునకు బుధవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి హాజరవుతారని టిడిపి నాయకులు తెలిపారు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు మైనార్టీనాయకులు అందరూ ఉదయం 10 గంటలకు భగత్ సింగ్ కాలనీ తిరుపతి రోడ్ లోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్కిల్ వద్ద హాజరు కావాలన్నారు.

## బాలిక మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలి



**పలమనేరు మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం టీ ఒడ్డురు గ్రామంలో సునీత అనే బాలికపై అత్యాచారం చేసి గర్భవతై మరణానికి కారణమైన ఉన్మాదులను కఠినంగా శిక్షిం చాలని జాతీయ మానవ హక్కుల అనుబంధ మహిళా సంఘం అధ్యక్షురాలు సరస్వతి డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయం నందు రుక్మిణి అధ్యక్షతన జరిగిన సంఘటన పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల జిల్లా నాయకులు డి.వి. మునిరత్నం మాట్లాడుతూ మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి లైంగికంగా వాడుకోవడం వలన 9 నెలలు గర్భవతిని చేయడం దుర్మార్గమన్నారు. బాలికకు వయసు మెచ్యూరిటీ కాకపోవడంతో డెలివరీ అయిన వెంటనే ఎక్కువ రక్తహీనతకు గురై మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కొంతమంది మధ్యవర్తులు వలన అనేకమంది చిన్నారులు బలైపోతున్నారని తెలిపారు. సునీత విషయంలో కూడా అదే గ్రామానికి చెందిన ఓ మధ్యవర్తి ముఖ్య పాత్ర వహించినట్లు గ్రామస్తులు ద్వారా సమాచారం తెలిసిందన్నారు. శ్రీదేవి మాట్లాడుతూ నిత్యం రెక్కల కష్టంతో బతికే పిల్లల తల్లిదండ్రులు ఆడపిల్లల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాల్సింది ఎంతైనా ఉందన్నారు . ఆడపిల్లలు క్రమం తప్పకుండా నెలసరి కార్యక్రమం జరుగుతున్నదా లేదా చూడాల్సిన బాధ్యత ప్రతి ఆడబిడ్డ తల్లిపై ఉందన్నారు. కార్యదర్శి మణి, సోమశేఖర్ మాట్లాడుతూ టీ ఒడ్డురు గ్రామంలో ఇంతకు మునుపు ఇలాంటి సంఘటనలు జరిగినట్లు గ్రామస్తులు బహిరంగంగా చెప్పుకోవడం ఆ విషయాల్లో కూడా న్యాయం జరగలేదని వాపోతున్నారు. అప్పుడైనా పిల్లలు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలు, బాలికలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లితండ్రులు ఆడపిల్లలను ఒంటరిగా ఇళ్ల వద్ద వదలకుండా చదువుపై శ్రద్ధ చూపేటట్లు ప్రయత్నించాలన్నారు. పార్థసారథి,గుర్రం,సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సునీత విషయంలో పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాలిక మృతికి కారణమైన దుర్మార్గులను కఠినంగా శిక్షించే విధంగా సెక్షన్లు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి బాధ్యత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, మురళి, వెంకటేష్, గంగిరెడ్డి, అరుణ్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రజలు ఐదేళ్ల తర్వాత అభివృద్ధి పనులు చూస్తున్నారని.. గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల సందర్భంగా ప్రజల్లో ప్రభుత్వం పట్ల సంతృప్తికర భావన సంతోషాన్నిస్తుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం గుడిపాల మండలంలో వరుసగా రెండవ రోజు మంగళవారం 2.26 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషిఫలితంగా రాష్ట్రంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్న అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని జరగలేదని.. కూటమి ప్రభుత్వంలో 8 నెలలకే కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కరించడమే తన లక్ష్యమని చెప్పారు. గ్రామాల ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో అందిస్తే వరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను స్థానిక నాయకుల చేత రిబ్బన్ కట్ చేయించే ఎమ్మెల్యే తన ఉదారత చాటుకున్నారు. సి.బండపల్లి వద్ద ఆలయం నిర్మించాలని మహిళల కొరగా రూ.50వేలు సొంత నిధులను విరాళంగా అందించారు. వసంతాపురంలో జరిగిన కార్యక్రమంలో రాయితీపై మంజూరు చేసిన 9 గ్రాస్ కట్టర్ యంత్రాలను రైతులకు పంపిణీ చేశారు. మంగళవారం నాటి కార్యక్రమాల్లో కిల్లారిపల్లి, గుడిపాల లేఅవుట్, గుడిపాల, అడవిచేను, పాప సముద్రం, వెప్పలమాను చేను, సి.బండపల్లి, చిత్తపార గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, గుడిపాలలో రైతు భరోసా కేంద్ర భవనం, చిత్తపారలో సచివాలయ భవనం, పిల్లారికుప్పంలో నీటి శుద్ధి ప్లాంటును ప్రారంభించారు. కార్యక్రమంలో చిత్తూరుమేయర్ అముద, ఎంపీడీవో శివరాజ్ తహసిల్దార్ జయంతి, మండలం స్థాయి అధికారులు, మాజీ జెడ్పిటిసి సుమతి,ఎంపీటీసీ హరి ప్రసాద్, కూటమి పార్టీల నాయకులు సాంబశివ నాయుడు, సుబ్రహ్మణ్య నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నక్ష పోగ్రాం కింద తిరుపతి పట్టణం ఎంపిక

(మొదటిపేజీ తరువాయి)



భూ సంబంధిత రికార్డులు పూర్తిస్థాయిలో పక్కాగ లోపాలు లేనివిగా తయారవ్వాలని సూచించారు. దేశంలోని 150సిటీలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి వీటిలో నక్ష అనే ప్రోగ్రాం కింద సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో మన తిరుపతి పట్టణం ఎంపిక కావడం సంతోషం అని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా తిరుపతి జిల్లాలో పలు భూ సంబంధిత సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. రీ సర్వేలో చేపట్టిన విధంగానే డ్రోన్ ఫ్లై, ఓ ఆర్ ఐ ఇమేజెస్ తీయడం, గ్రౌండ్ ట్రూథింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితర ప్రక్రియలు ఉంటాయని తెలిపారు. సదరు నక్ష కార్యక్రమం ద్వారా తిరుపతి పట్టణంలో అధికారులు సర్వే నిర్వహణ చేస్తున్న విషయం సంబంధిత భూమి, ఆస్తి యజమానికి తెలియజేసి ఎలాంటి అపోహలు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. రికార్డులు సక్రమంగా లేకపోవడం వలన ఒకే భూమిపై పలు రిజిస్ట్రేషన్లు, రికార్డులు తయారవుతున్నాయని భూ సమస్యలకు ఈ నక్ష కార్యక్రమం మంచి పరిష్కారం అవుతుందని తెలిపారు.తద్వారా భూతగాదాలు తగ్గిపోతాయని తెలిపారు. జిఐఎస్ టెక్నాలజీతో పారదర్శకమైన యాజమాన్య హక్కు రికార్డులు, పట్టణంలో పలు సదుపాయాల కల్పన ప్రణాళికల కొరకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎంతో కచ్చితత్వంతో కూడిన నిర్ణయాలు, ప్రణాళికలు, ల్యాండ్ బ్యాంక్ అందుబాటు ఉన్న వాటిని సక్రమంగా వినియోగించుటకు ఉపయోగపడుతుందని తెలిపారు. సంబంధిత వార్డు అడ్మినిస్ట్రేటర్, ఎమినిటీస్ సెక్రెటరీ సంబంధిత అధికారులు బాధ్యతగా సర్వే ప్రక్రియ బాధ్యతగా పక్కాగా చేపట్టాలని సూచించారు. తిరుపతి ఎంపీ మాట్లాడుతూ తగాదాలు లేని పక్కాగా ఉండే రికార్డులు తయారయ్యేలా నక్షా ప్రోగ్రాం మన భారత ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, నిష్పాక్ష పాతంగా సర్వే చేపట్టాలని అన్నారు. తిరుపతి నందు పలు భూ సంబంధిత సమస్యలు ఉన్నాయనీ, బయటి దేశాలలో మన జిల్లా వాస్తవ్యులు ఉన్నారని వారికి ఒక భరోసా, ఒక నమ్మకం కలగాలంటే సర్వే పక్కాగా నిష్పాక్షపాతంగా చేపట్టాలని కోరారు.

ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ సమస్యలు భూ సంబంధితమైనవి ఎక్కువగా ఉంటున్నాయని, పేద వారు ఎక్కువగా వీటితో సతమతమవుతుంటారు అని, సదరు ట్రైనింగ్ బాగా వినియోగించుకుని పక్కాగా ల్యాండ్ రికార్డ్స్ తయారయ్యే లా చూడాలని కోరారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య మాట్లాడుతూ తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నక్షా నేషనల్ జియో ఫేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్) సర్వే ప్రక్రియను భారత ప్రభుత్వ నిర్దేశాల మేరకు నిర్వహిస్తున్నామని అందులో డ్రోన్ సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్, వెక్ట్రిజేషన్, వ్యాలిడేషన్ చేసి పక్కా భూ రికార్డులు నిర్వహణకు అవకాశం ఉంటుందన్నారు. తిరుపతి పట్టణం డ్రోన్ సర్వే 30 చ. కిలోమీటర్లు సర్వే చేయడం జరుగుతుందని, డిజిటల్ అసిస్టెంట్స్, ఎమినిటీస్ సెక్రటరీ సంబంధిత అధికారులు జాగ్రత్తగా చేపట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గ్రౌండ్ ట్ర్యూథింగ్, జిఐఎస్ మ్యాపింగ్ పక్కాగా ఉండాలని సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రాపర్టీ టాక్స్ అసెస్మెంట్, పర్మిషన్ ఉందా లేదా అని పర్యవేక్షణ చేయడానికి ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. అనంతరం నక్ష పోస్టర్‌ను కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపాలిటీ అదనపు కమిషనర్ చరణ్ తేజ్, ఉపకమిషనర్ అమరయ్య, సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ సర్వేయర్ దేబ బ్రత పాలిత్, జిల్లా భూ రికార్డుల అధికారి అరుణ్ కుమార్, డిసిపి మాహా పాత్ర, తహశీల్దార్ అర్బన్ భాగ్యలక్ష్మి, వార్డు ఎమినీటీస్, అడ్మిన్, ప్లానింగ్ సెక్రెటరీలు, విఆర్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.






## పెద్దశేష వాహనంపై వైకుంఠ నాథుని అలంకారంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి



### దృశ్య మాలిక









## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం గురువారం తిరుపతి జిల్లా డీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులచే జరగబోయే నియోజకవర్గ సమావేశం ఏర్పాట్లకు సంబంధించి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి భవిష్యత్తు కార్యక్రమాల్ని రూపకల్పన చేసుకోవాలి అనే దిశగా సమాలోచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్వం కన్నా నేడు రాష్ట్రంలో ముందంజలో పయనిస్తుందని ఇది శుభ సూచికమని ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల వలె కష్టపడి కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకొని వెళ్లవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ బోస్ రాయల్, ఆంటోనీ, నవీన్, సమీర్, వెంకటేష్, మునిరాజా, మరియు శ్రీకాళహస్తి, రేణిగుంట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు





**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ఆలయంలో తులాభారం: బంగారమ్మ దేవస్థానం నందు కార్వేటి నగర వాస్తవ్యులు కావేరి పురుషోత్తం మొదలియార్ మనవడు, చిరంజీవి తేజేశ్వర్‌కి తులాభారం నిర్వహించడం జరిగినది. ఈ తులాభారం ద్వారా దేవస్థానమునకు రూ. 2500 చిరంజీవి తేజేశ్వర్ తల్లిదండ్రులు రాజేశ్వరి ధన శేఖర్ మొదిలియార్ తమ ముడుపు అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ నగదును దేవాలయ కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు దేవస్థానం అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు,రంగనాథ మొదలియార్, చంద్రశేఖర్ పిళ్ళై, రామిశెట్టి రాజశేఖర్, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.



## వాల్మీకి సంఘం అధ్యక్షుడిగా శివశేఖర్

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్ :** పుంగనూరు నియోజకవర్గ వాల్మీకి సంఘ అధ్యక్షుడుగా చౌడేపల్లి మండలం పుదీపట్ల పంచాయతీ తిరుమనిపల్లికి చెందిన తలారి శివసేనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మేరకు వాల్మీకి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి శ్రీనివాసులు నియామక పత్రాన్ని అందించినట్లు శివశంకర్ తెలిపారు వాల్మీకి సంఘం బలోపేతానికి వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ విద్య వైద్యం ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక అభ్యున్నతికి కృషి చేస్తానని నూతనంగా ఏకగ్రీవ బాధ్యతలు చేపట్టిన శివశేఖర్ తెలిపారు. తనపై నమ్మకంతో ఇంతటి పదవి కట్టబెట్టిన శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించండి

### - డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని. మండల మొదటి స్థానంలో నిలిచిన వారికి 5 వేలు బహుమతి అందచేస్తానని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యల్లంపాటి కోటేశ్వరబాబు తెలిపారు. మార్చి నెలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానుండటంతో.. మంగళవారం శ్రీకాళహస్తి మండలం అక్కుర్తిలో 28 మంది, ముచ్చివోలులో 41మంది, వెలంపాడులో 25మంది. మొత్తం 94 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ.. తాను నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ.. విద్యార్థులకు తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ప్రతియేటా విద్య, పరీక్ష సామాగ్రి అందచేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించాలనే ఆశయంలో తాను ప్రతి యేటా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు కోటేశ్వరబాబు చెప్పారు. విద్యతో పేదరికం జయించవచ్చన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లలను పాఠశాలకు పంపుతారన్నారు. వారి ఆశలకు అనుగుణంగా విద్యార్థులు చదువు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య లభిస్తుందని.. ఈ పాఠశాలల్లో చదువుకున్న ఎంతో మంది నేడు ఎన్నో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. విద్యార్థి దశలో 10వ తరగతి చాలా కీలకమైందన్నారు. ఈ తరగతిలోనే విద్యార్థులు తమ భవిష్యత్తులకు బాటలు వేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే 10వ తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివితే తాము అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించి. పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని యల్లంపాటి కోటేశ్వరబాబు కోరుకున్నారు. బాగా చదివే విద్యార్థులకు భవిష్యత్తులో తనవంతు సహకారం అందిస్తానని కోటేశ్వరబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కుర్తి, ముచ్చివోలు, వెలంపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, రమేష్ బాబు, రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## పలువురు జనసేన పార్టీలో చేరిక



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం, కాసరం పంచాయతీ నుండి 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి మంగళవారం జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలలో చేస్తున్న అభివృద్ధి చూసి. ఆయన నాయకత్వంలో తమ పంచాయతీలో సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. గ్రామాల్లో ప్రతి సమస్య ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా పరిష్కరిస్తామని వినుత హామీ ఇవ్వడం జరిగింది.

## వృద్ధులకు, వికలాంగులకు కూరకాయల పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని మాయాబజార్ సమీపంలో ఉన్న సిపిఎం కార్యాలయం లో మంగళవారం కసుకుర్తి కోటేశ్వరరావు,భారతి దంపతుల దాతృత్వంతో వారి కుమార్తె డాక్టర్ కసుకుర్తి భార్గవి జన్మదినం పునస్కరించుకొని. కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 20 మంది వృద్ధులకు, వికలాంగులకు కూరకాయల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కోటేశ్వరరావు,భారతి దంపతులు మాట్లాడుతూ: మా కుమార్తె డాక్టర్ భార్గవి జన్మదినం సందర్భంగా పేదవాళ్లకు సాయం అందిచాలనే ఉద్దేశంతో కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు చేయడం చూసాము. వారిని సంప్రదించి వారి ద్వారా పేదవారిని గుర్తించి వృద్ధులకు,వికలాంగులకు ఈ కూరకాయలు అందించడం జరిగిందని వారు అన్నారు. అదేవిధంగా ఈ కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఇంకా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ముందు, ముందు అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని కోరుకుంటున్నామని తెలియ చేశారు. కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ: కార్యక్రమానికి ముఖ్య ధాతగా వ్యవహరించిన కోటేశ్వరరావు,భారతి దంపతులకు మా ట్రస్ట్ తరఫున అభినందనలు తెలియ చేస్తునేమనారు. ఈ కార్యక్రమంలో అత్తి మంజరి గోపాల్,పర్వతాల రమేష్,పేయ్యాల రమణయ్య, కసుకుర్తి కోటేశ్వరరావు,భారతి తదితరులు పాల్గొన్నారు.

## కురుబ జాతర నిర్వహణ కొరకు అందరూ సమిష్టిగా పని చేయాలి

### - ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, కడ పిడి వికాస్ మరమ్మత్

**శాంతిపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోలమడుగు పంచాయతీ కదిరి ముత్తనపల్లి గ్రామంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి పెద్ద దేవర జాతర ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని, ఈసారి పెద్ద కురుబ జాతర మార్చి 10వ తేదీ నుండి 15 తారీకు వరకు జరగనున్నట్లు తెలిపారు. ఇందులో సుమారు మూడున్నర వేల నుండి నాలుగు వేలు బండ్లు ఈ జాతర కు హాజరవు తారని ధర్మకర్త మునిరత్నం గౌడ్ తెలిపారు. ఈ జాతరకు నిర్వహణ కొరకు కదిరిముత్తనపల్లి లో సమావేశాన్ని ఏర్పాటు చేసి జాతరకు అవసరమైన విద్యుత్, బయో టాయిలెట్స్, నీటి సౌకర్యం, హెల్త్ క్యాంపు, రోడ్డు సౌకర్యం, బస్సు సౌకర్యము మరియు బందోబస్తుకు కావలసిన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కడ పిడి వికాస్ మరమ్మత్ అధికారులకు ఆదేశించారు. అధికారులు కలిసికట్టుగా పనిచేసే ఈ జా తరను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు శాంతిపురం మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ విజయరామరెడ్డి చంద్ర ఉదయ్ సర్పంచ్ మంజునాథ్ ఆలయ ధర్మకర్తలు, పలువురు కురుబ కులస్తుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

